## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.31.10.2018.**

## దుర్గామల్వేశ్వర దేవస్థాన ఎడ్యుకేషన్ సోసైటీలో పనిచేస్తున్న గుమ్మస్తా సంతకాలు ఫోర్జరీ చేసి నగదును కాజేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లోనమోదైన క్రైం.నెం.**261/2001** సెక్షన్ **468, 471, 408, 420** ఐ.పి.సి. కేసులో నిందితుడైన గుంటూరు జిల్లా, పొన్నూరు గ్రామానికి చెందిన పులిపాక వెంకట శివ నాగ సత్యన్నారయణ ప్రసాద్(41)పై ది.31.10.2018న (7వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్) సీనియర్ సివిల్ జడ్జి కమ్ రైల్వే కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.8,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ దుర్గామల్వేశ్వర దేవస్థాన ఎడ్యుకేషన్ సొసైటీలో పై నిందితుడు 1999 నుండి గుమస్తాగా పనిచేయుచుండగా సొసైటీకి సంబందిచిన నగదు లావాదేవీలను నిందితుడు చూస్తుండగా ది.17.06.2001న నిందితుడు విదులకు రాకుండా గైర్ హాజరు అవ్వగా ది.22.06.2001న ఎడ్యుకేషన్ సొసైటీకి సంబందించిన చెక్‌లు కల్గిన బీరువాను సెక్రెటరీగారు అయిన గుండవరపు ప్రజాపతిరావు తెరచి చూడగా బ్యాంక్ ఆఫ్ ఇండియా చెక్‌లను పరిశీలించగా కౌంటర్ ఫైల్‌లో వాటికి సంబందించిన ఎటువంటి వివరాలను రాయలేదు. అంతట సెక్రటరీ ప్రజాపతిరావు గారు సదరు చెక్‌లను బ్యాంక్‌కు వెళ్ళి పరిశీలించగా పై నిందితుడు ఎడ్యుకేషన్ సొసైటీ ప్రిన్సిఫల్ మరియు సెక్రటరీ గారి సంతకాలను ఫోర్జరీ చేసి రూ.3,85,075 విలువగల చెక్‌లను ఫోర్జిరీ సంతకాలతో నగదును డ్రాచేయడం జరిగింది.

ఈ క్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండవరపు ప్రజాపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బంగారు రాజుగారు కేసు నమోదు చేయగా ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్.జి.జయసూర్యాగారు దర్యాప్తు చేయడమైనది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన గుంటూరు జిల్లా, పొన్నూరు గ్రామానికి చెందిన పులిపాక వెంకట శివ నాగ సత్యన్నారయణ ప్రసాద్(41)ను అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన గుంటూరు జిల్లా, పొన్నూరు గ్రామానికి చెందిన పులిపాక వెంకట శివ నాగ సత్యన్నారయణ ప్రసాద్(41)పై కేసు నిరూపించ బడటంతో, (7వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్) సీనియర్ సివిల్ జడ్జి కమ్ రైల్వే కోర్టు జడ్జి శ్రీ పి.కోటేశ్వర రావు గారు, ఈ రోజు అనగా ది.31.10.2018న నిందితునకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.8,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి పి.పద్మావతి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో 13 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---